# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యామండలి, తాడేపల్లి, గుంటూరు.

## ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, మే - 2025.

## కాలనిర్ణయ పట్టిక (థియరి)

| దినము-తేది | మొదటి సంవత్సర పరీక్షలు<br>సమయం ఉ॥ 9.00 గం॥ల నుండి మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు | దినము-తేది | రెండవ సంవత్సర పరీక్షలు<br>సమయం మధ్యాహ్నం 2.30 గం॥ల నుండి సా॥ 5.30 గం॥ల వరకు |
|---|---|---|---|
| సోమవారం<br>12.05.2025 | భాగం - II<br>ద్వితీయ భాషా పత్రం - 1 | సోమవారం<br>12.05.2025 | భాగం - II<br>ద్వితీయ భాషా పత్రం-2 |
| మంగళవారం<br>13.05.2025 | భాగం - I<br>ఆంగ్ల భాషా పత్రం - 1 | మంగళవారం<br>13.05.2025 | భాగం - I<br>ఆంగ్ల భాషా పత్రం -2 |
| బుధవారం<br>14.05.2025 | భాగం - III<br>గణిత శాస్త్రం పత్రం-1ఎ<br>వృక్షశాస్త్రం పత్రం - 1<br>పౌరశాస్త్రం పత్రం - 1 | బుధవారం<br>14.05.2025 | భాగం - III<br>గణిత శాస్త్రం పత్రం - 2 ఎ<br>వృక్షశాస్త్రం పత్రం - 2<br>పౌరశాస్త్రం పత్రం - 2 |
| గురువారం<br>15.05.2025 | గణిత శాస్త్రం పత్రం-1బి<br>జంతుశాస్త్రం పత్రం - 1<br>చరిత్ర పత్రం - 1 | గురువారం<br>15.05.2025 | గణిత శాస్త్రం పత్రం - 2 బి<br>జంతుశాస్త్రం పత్రం - 2<br>చరిత్ర పత్రం - 2 |
| శుక్రవారం<br>16.05.2025 | భౌతిక శాస్త్రం పత్రం -1<br>అర్థశాస్త్రం పత్రం - 1 | శుక్రవారం<br>16.05.2025 | భౌతిక శాస్త్రం పత్రం - 2<br>అర్థశాస్త్రం పత్రం - 2 |
| శనివారం<br>17.05.2025 | రసాయన శాస్త్రం పత్రం-1<br>వాణిజ్యశాస్త్రం పత్రం - 1<br>సమాజ శాస్త్రం పత్రం - 1<br>లలితకళలు - సంగీతం పత్రం-1 | శనివారం<br>17.05.2025 | రసాయన శాస్త్రం పత్రం - 2<br>వాణిజ్య శాస్త్రం పత్రం - 2<br>సమాజ శాస్త్రం పత్రం - 2<br>లలితకళలు-సంగీతం పత్రం-2 |
| సోమవారం<br>19.05.2025 | ప్రభుత్వ పాలనాశాస్త్రం పత్రం - 1<br>తర్కశాస్త్రం పత్రం -1<br>బ్రిడ్జ్‌కోర్స్ - గణితశాస్త్రం పత్రం -1<br>(బి.పి.సి. విద్యార్థుల కొరకు) | సోమవారం<br>19.05.2025 | ప్రభుత్వ పాలనాశాస్త్రం పత్రం-2<br>తర్కశాస్త్రం పత్రం -2<br>బ్రిడ్జ్‌కోర్స్-గణిత శాస్త్రం పత్రం-2<br>(బి.పి.సి. విద్యార్థుల కొరకు) |
| మంగళవారం<br>20.05.2025 | ఆధునిక భాషా పత్రం-1<br>భౌగోళిక శాస్త్రం పత్రం-1 | మంగళవారం<br>20.05.2025 | ఆధునిక భాషా పత్రం-2<br>భౌగోళిక శాస్త్రం పత్రం-2 |

సూచన :- ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు పై తేదీలు మరియు సమయములు వర్తించును. వారి యొక్క కాల నిర్ణయ పట్టిక (టైం టేబుల్) **https://bie.ap.gov.in** నందు పొందుపరచబడినది.

## అభ్యర్థులకు సూచనలు

1. (అ) అభ్యర్థులు తమ హాలు టిక్కెట్లలో సూచింపబడిన వివరాలు అనగా పేరు, ఏయే పేపర్లకు హాజరవుతున్నది, మాధ్యమం మొదలైన అంశాలను జాగ్రత్తగా తనిఖీ చేసుకోవలెను. ఏదైనా తప్పులున్న యెడల, వెంటనే కళాశాల ప్రిన్సిపాల్ గారి దృష్టికి ఆ విషయమును తెచ్చి సరిచేసుకొనవలయును.

   (ఆ) ఆం.ప్ర. ఇంటర్మీడియట్ విద్యామండలి చేత జారీ చేయబడ్డ హాల్ టిక్కెట్టును కలిగి వుండని ఏ అభ్యర్థి పరీక్ష వ్రాయటానికి అనుమతింపబడరు. కళాశాల ప్రిన్సిపాల్‌కు తాను స్వయంగా ఏ అభ్యర్థిని పరీక్షకు పంపుటకు అధికారము లేదు. 'డిక్లరేషన్'ను దాఖలు చేసినప్పటికీ ఏ అభ్యర్థి పరీక్ష వ్రాయుటకు అనుమతింపబడరు.

   **గమనిక :–** పరీక్ష ఫీజు చెల్లించినప్పటికీ ఏ అభ్యర్థి యొక్క పేరు గాని, నామినల్ రోల్‌లో రాని యెడల సదరు విషయమును కళాశాల ప్రిన్సిపాల్ గారు ఇంటర్మీడియట్ విద్యామండలి దృష్టికి తెచ్చి తద్వార రిజిష్టరు నంబరు, పరీక్షా కేంద్రము కేటాయింపబడేలా చర్యలు తీసుకోవలెను.

2. పరీక్షప్రారంభ సమయానికి 30 ని॥లు ముందు అనగా 8.30 **AM**/ 2.00 **PM** కు పరీక్ష కేంద్రాలలోనికి అనుమతించబడతారు. ప్రారంభ సమయానికి 15 ని॥ల ముందు తమకు కేటాయించిన సీట్లలో కూర్చోవలెను. 9.00 **AM**/ 2.30 **PM** తరువాత వచ్చిన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలలోనికి అనుమతించబడరు.

3. అభ్యర్థులు పరీక్షా హాలులో నిశ్శబ్దాన్ని పాటించాలి.

4. అభ్యర్థి తనకు పరీక్ష హాల్లో ఇవ్వబడిన జవాబు పత్రం మీద వున్న సూచనలను క్షుణ్ణంగా, జాగ్రత్తగా చదవాలి అభ్యర్థి యొక్క హాల్ టిక్కెట్టులోని రిజిష్టరు నంబరు అతనికి ఇవ్వబడిన ఓ.ఎం.ఆర్. బార్‌కోడెడ్ షీటు మీద ఉన్న రిజిష్టరు నంబరును సరిచూసుకోవాలి. పరీక్ష హాల్లోని ఇన్విజిలేటరు దగ్గర్నుండి తనకు సంబంధించిన ఓ.ఎం.ఆర్.షీటును తీసుకొనుట అభ్యర్థి యొక్క బాధ్యత. తప్పు బార్ కోడెడ్ షీటును పిన్ చేసిన యెడల ఫలితాల ప్రకటనలో దోషము కలుగుతుంది.

5. ఓ.ఎం.ఆర్. బార్‌కోడెడ్ షీటు మీద సంతకం చెయ్యటానికి ముందు దానిలోని వివరాలన్నింటినీ అనగా అభ్యర్థి పేరు, రిజిష్టరు నెంబరు, సబ్జెక్టు పేపరు తనిఖీ చేసుకొనవలసిందిగా అభ్యర్థులకు సలహా ఇవ్వబడుచున్నది. పరీక్ష ప్రారంభానికి ముందు అభ్యర్థి తన ఓ.ఎం.ఆర్. బార్‌కోడెడ్ షీటును తన జవాబు పత్రమునకు స్టేపల్ చేసి, స్టిక్కర్స్‌ను పిన్నులపై అతికించవలయును. జవాబు పత్రము యొక్క క్రమ సంఖ్యను ఓ.ఎం.ఆర్. బార్‌కోడెడ్ షీట్ పార్టు-1 మరియు పార్టు-2లలో నిర్దేశించిన స్థలములో వ్రాయవలయును. ఆ తరువాత తమ హాల్ టికెట్‌ను ఇన్విజిలేటర్‌కు ఇవ్వవలెను.

   **గమనిక :–** ఓ.ఎం.ఆర్. బార్‌కోడెడ్ షీటులోని పార్టు-3 పై అభ్యర్థి ఏమైన మార్పులు చేసినట్లైతే పబ్లిక్ పరీక్షలలో అనుచిత ప్రవర్తనగా పరిగణించబడుతుంది. అటువంటి అభ్యర్థుల యొక్క మొత్తం ఫలితము ఎటువంటి నోటీసు లేకుండా రద్దు చేయబడుతుంది.

6. అభ్యర్థి ఫోటో అటెండెన్స్ షీటులోని వివరాలు పరిశీలించి తనకు నిర్దేశించబడిన స్థలములో సంతకము చేయవలెను.

7. ఇన్విజిలేటర్ వద్ద నుండి సరియైన ప్రశ్నాపత్రాన్ని తీసుకోవటంలో అభ్యర్థి జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయంలో అభ్యర్థి పొందే వైఫల్యం వలన అతనికి ఏ విధమైన రాయితీ ఇవ్వబడదు. అటువంటి అభ్యర్థుల జవాబు పత్రాలను మదింపు చేయుట సాధ్యం కాదు. అభ్యర్థి ప్రశ్నాపత్రంపై తమ రిజిష్టరు నంబరును వ్రాయాలి. దానిపై ఇతర వ్రాతలు ఏమి వ్రాయరాదు. ప్రశ్నాపత్రం అభ్యర్థి వద్దనే ఉండాలి. దానిని ఇతరులకు ఇవ్వరాదు. బయటకు పంపించరాదు. అభ్యర్థి వద్ద ప్రశ్నాపత్రం లేనట్లైతే పరీక్షలలో అనుచిత ప్రవర్తనగా పరిగణించి తదనంతర చర్య తీసుకోబడును.

8. జవాబు పత్రంలో గాని, గ్రాఫ్‌షీట్, మ్యాప్ షీటులలో గాని అభ్యర్థి ఎక్కడా తన పేరును గాని, రిజిష్టరు నెంబరును గాని వ్రాయరాదు. లేఖారచనకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు వ్రాసేటప్పుడు ఊరిపేరు, తనపేరు, రిజిష్టరు నంబరు ఇత్యాదులను వ్రాయకూడదు. వాటికి బదులుగా (-) చిన్న అడ్డుగీతను తగు వ్యాకరణ చిహ్నంతో వ్రాయాలి.

9. అభ్యర్థులకు 24 పేజీలతో కుట్టబడిన జవాబు పత్రము మాత్రమే యివ్వబడును. ఎటువంటి అదనపు జవాబు పత్రములు ఇవ్వబడవు.

10. ఒక పేపరుకు నిర్దేశింపబడిన వ్యవధిని మించి సమయాన్ని వాడుకోవటానికి అభ్యర్థులు అనుమతింపబడరు. పరీక్ష మొదలైన తర్వాత మూడు గంటల వరకు అభ్యర్థులు పరీక్ష హాలును వదలటానికి అనుమతించబడరు. జవాబు పత్రాలను పరీక్ష హాలులో ఇన్విజిలేటరుకు అప్పగించిన తర్వాత తిరిగి అభ్యర్థులు పరీక్షా హాలులోకి ప్రవేశించుటకు అనుమతించుట జరగదు. పరీక్షా వ్యవధి ప్రారంభమైన అరగంట తరువాత గాని లేదా పరీక్షా వ్యవధిముగియటానికి అరగంట ముందుగా గాని ఒకవేళ అభ్యర్థులు కాలకృత్యాలు తీర్చుకునే నిమిత్తం పరీక్ష హాలు విడిచి వెళ్ళవలసి వచ్చినట్లైతే పరీక్షా కేంద్రం వారు ఏర్పాటు చేసిన నిఘాలో అభ్యర్థులు ఆ నిర్ణీత స్థలమునకు వెళ్ళి రావచ్చును.

11. 'బిట్'లు కలిగి ఉన్న ప్రశ్నలకు సమాధానం వ్రాసేటప్పుడు, అటువంటి 'బిట్'లన్నీ ఒక దాని తరువాత మరొకటి క్రమ పద్ధతిలో క్రమ సంఖ్యను స్పష్టంగా వుండే విధంగాను, మదింపు చేయటానికి వీలుగాను వ్రాయాలి. అభ్యర్థి తాను జవాబు వ్రాయవలసిన ప్రశ్నలన్నింటినీ తప్పనిసరిగా ప్రయత్నించాలి. ఒక ప్రశ్నకు జవాబు వ్రాసిన తరువాత అభ్యర్థి తనకు తానుగా జవాబును కొట్టివేసినచో, మార్జిన్‌లో "నాచే కొట్టివేయబడినది" అని వ్రాయవలెను. ఇక్కడ అభ్యర్థి సంతకం చేయరాదు మరియు రిజిస్టరు నంబరును వేయరాదు. అభ్యర్థి పరీక్ష వ్రాసిన తరువాత జవాబుపత్రములో ఖాళీగా ఉన్న పేజీలను కొట్టివేయవలెను.

12. అభ్యర్థులు వారికి అవసరమగు పెన్నులు, పెన్సిళ్ళు, రబ్బరు, గణిత సంబంధమైన పరికరాలు వారి వెంట తెచ్చుకోవచ్చును. ఈ రకమైన పరికరముల మీద ఎటువంటి వ్రాతలు ఉండరాదు. అభ్యర్థులు పరీక్షా హాలులోకి :

అ) చేతితో వ్రాసిన లేదా ముద్రితమైన కాగితాలు గాని, పుస్తకాలు గాని తీసుకురావడం లేదా వారు వ్రాసిన జవాబులను ప్రశ్నాపత్రంపై గాని, హాల్ టిక్కెట్ మీదగాని, కాగితంపై గాని వ్రాయడం నిషేధించడమైనది.

ఆ) సెల్‌ఫోన్‌లు, కాలిక్యులేటర్లు మరే ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావడానికి అనుమతి లేదు.

13. అభ్యర్థి పరీక్ష హాలులోని ఇన్విజిలేటరును ప్రశ్నలు వెయ్యటం గాని, ఇతరులతో సమాచార మార్పిడికి ప్రయత్నించడంగాని నిషేధించడమైనది. ఈ నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణ చర్య తీసుకొనబడుతుంది.

14. ఒక అభ్యర్థి వ్రాసిన జవాబును మరొక అభ్యర్థి చూసి వ్రాయుట, తాను గాని ఇతరులు గానీ తెచ్చిన వ్రాత లేదా ముద్రిత సమాచారమును చూసి జవాబులు వ్రాయుట, పరీక్ష హాలు బయటనున్న వారితో సమాచార మార్పిడి చేయుట అనుమతించబడదు. ఈ నిబంధనలను పాటించు విషయంలో వైఫల్యం చెందిన అభ్యర్థిని పరీక్ష హాలు బయటకు పంపివేయటం జరుగుతుంది. మరియు విద్యామండలి నిర్ణయం మేరకు అటువంటి అభ్యర్థి మొత్తం ఫలితం రద్దు చేయటమే కాక మళ్ళీ నిర్ణయించిన కాలం వరకు అభ్యర్థి మరల పబ్లిక్ పరీక్షలకు హాజరవటానికి అర్హతను రద్దుచేసే అవకాశం ఉంది.

15. అభ్యర్థి :

అ) అభ్యంతరకరమైన విషయాలను జవాబు పత్రంలో వ్రాసినా

ఆ) ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని పరీక్షాధికారులతో సమాచార మార్పిడి నిర్వహించినా

ఇ) ఒక వేళ ఏదైనా అనుచిత ప్రవర్తనకు పాల్పడుతున్నట్లు అనుమానింపబడినా

ఈ) అప్పటికప్పుడు జారీచేసిన సూచనలతో పాటు నిర్దేశింపబడిన కార్య విధానాలను, నిబంధనలను ఉల్లంఘించినా

ఉ) ఒక అంశాన్ని లేదా అంశాలను దాచి పెట్టి పబ్లిక్ పరీక్షలు వ్రాయటానికి అనుమతి పొందినట్లు తెలిసినా

ఊ) పరీక్ష విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో అనుచితముగా ప్రవర్తించినచో ఇంటర్మీడియట్ విద్యామండలి నిర్ణయం మేరకు ఆ అభ్యర్థి వ్రాసిన పరీక్ష చెల్లకపోవడమే కాక తిరిగి నిర్ణయించిన కాలం మేరకు పబ్లిక్ పరీక్షలు వ్రాయుటకు అర్హత కోల్పోవును.

16. పబ్లిక్ పరీక్షలలో అనుచిత పద్ధతులకు పాల్పడి, పట్టుబడిన అభ్యర్థులు, పరీక్షా కేంద్రపు చీఫ్ సూపరింటెండెంటు ఇచ్చిన షోకాజ్ నోటీసుకు వివరణ, మాల్ ప్రాక్టీసు ప్రొఫార్మాలో సంతకము మొదలగునవి విధిగా చేయాలి.

17. మాల్ ప్రాక్టీసు కింద పట్టుబడి, అర్హత కోల్పోయిన అభ్యర్థులు తాము అనుచిత పద్ధతులకు పాల్పడిన విధానము శిక్షార్హతలను అనుసరించి ప్రస్తుతం వ్రాసిన పరీక్ష రద్దు కావడమే కాకుండా ఒకటి నుండి ఎనిమిది పరీక్షల వరకు హాజరు కావడానికి అర్హత కోల్పోయే అవకాశం ఉంది.

18. పేపర్లు దిద్దే సమయంలో లేదా ప్రత్యేక తనిఖీ సందర్భంలో "మూకుమ్మడి కాపీ" (మాస్ కాపీ) జరిగినట్లు ఒకవేళ ఋజువైన పక్షంలో అట్టి విద్యార్థులను శిక్షించే హక్కు ఇంటర్మీడియట్ విద్యామండలి కలిగి ఉన్నది.

19. కేటాయించబడిన సమయంలో జవాబులు వ్రాయటం పూర్తయిన తరువాత అభ్యర్థి తన జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అప్పగించదలిచినపుడు తన స్థానంలోనే లేచి నిలబడాలి. ఇన్విజిలేటర్ వచ్చి అభ్యర్థి నుండి జవాబు పత్రాన్ని స్వాధీనం చేసుకోవటం జరుగుతుంది. ఇన్విజిలేటర్‌కు జవాబుపత్రాన్ని స్వాధీనం చేయకుండా అభ్యర్థి పరీక్షా హాలును విడిచి బయటకు వెళ్లరాదు. పరీక్షా హాలులోని ఇన్విజిలేటర్‌కు తన జవాబు పత్రాన్ని అప్పగించటం మరియు హాల్ టికెట్టును తిరిగి తీసుకొనుట అభ్యర్థి బాధ్యత.

20. పాఠ్యక్రమంలో లేని అంశాలపై ప్రశ్నలు అడిగారని, తమ తరగతిలో ఆ అంశాలను బోధించలేదని, ప్రశ్నలు ఉన్నత ప్రమాణాలను కలిగి వున్నాయని లేదా మరియు ఏ ఇతర కారణం లేదా కారణాల వలననైనా అభ్యర్థి లేదా అభ్యర్థులు జవాబులు వ్రాయకుండా పరీక్ష హాలు నుండి నిష్క్రమించినా లేదా పరీక్షలను బహిష్కరించినా వారికి తిరిగి పరీక్షలు నిర్వహించటం జరగదని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యామండలి స్పష్టం చేస్తున్నది.

21. దరఖాస్తులను తనిఖీ చేసే సమయంలో నిర్ణీత గడువు దాటిన తర్వాత అభ్యర్థులచే పరీక్ష ఫీజు చెల్లించబడినట్లు గమనించినా, గత పబ్లిక్ పరీక్షలకు రూపొందించబడిన నియమ నిబంధనలు సరియైన విధంగా పాటించబడలేదని ఋజువైనా, గత పబ్లిక్ పరీక్షలలో మాల్ ప్రాక్టీసు చేసి అర్హతలను కోల్పోయిన అభ్యర్థి శిక్షాకాలం పూర్తికాకుండా పరీక్షలకు హాజరయినట్లు గమనించినా ఫలితాలు వెల్లడి అనంతరం కూడా అటువంటి అభ్యర్థుల ఫలితం ఎటువంటి నోటీసు లేకుండా రద్దుపరిచే అధికారం ఇంటర్మీడియట్ విద్యామండలికి ఉన్నది.

22. అభ్యర్థి తనకు కేటాయించిన పరీక్షా కేంద్రం నుండి కాకుండా, వేరొక పరీక్షా కేంద్రం నుండి పరీక్ష వ్రాసినట్లైతే అటువంటి అభ్యర్థి యొక్క పరీక్షా ఫలితాన్ని రద్దు చేసే అవకాశం ఉంది.

23. జవాబు పత్రాల (అ) మార్కులను తిరిగి కూడుటకు (ఆ) జవాబు పత్రము యొక్క ఫోటో కాపీ మరియు రీవెరిఫికేషన్ సౌకర్యం కలదు. ఈ సౌకర్యము వినియోగించుకోదలచిన విద్యార్థులు నిర్ణీత రుసుమును అనగా రూ. 260.00/లు, రూ.1300.00/లను (ఒక్క జవాబు పత్రమునకు)– ఆన్‌లైన్ ద్వారా **https://bie.ap.gov.in** వెబ్‌సైట్ నందు స్టూడెంట్ సర్వీసెస్ ఆప్షన్‌లో "Re-verification of valued Answer Scripts & Supply of scanned copy" ను క్లిక్ చేసి చెల్లించవలెను. అటు పిమ్మట హాల్ టికెట్ నెంబరు, పుట్టిన తేది (ఎస్.ఎస్.సి.లో వున్నవిధంగా) వివరాలను సమర్పించిన తరువాత విద్యార్థి యొక్క పూర్తి వివరములు స్క్రీన్ పైన కనిపించును. విద్యార్థి ఏ సబ్జక్టులో రీ కౌంటింగ్/రివెరిఫికేషన్ కావలయునో వాటిని ఎంచుకొని, అభ్యర్థి యొక్క పూర్తి చిరునామా, మొబైల్ నంబరు మరియు ఈ మెయిల్ ఐడి(ID) ఇవ్వవలయును. దీనికి సంబంధించిన "ప్రింటు అవుట్" తీసికొని విద్యార్థి తమ ఫోటో మరియు సంతకము పెట్టి సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్‌కు మాత్రమే ఇవ్వవలెను. అభ్యర్థులు దరఖాస్తులను ప్రిన్సిపాల్ ద్వారా గాని (లేక) నేరుగా ఆర్.ఐ.ఓ. గారికి గాని (లేదా) నేరుగా ఇంటర్మీడియట్ విద్యామండలికి, వ్యక్తిగతంగా గాని లేదా పోస్టు ద్వారా గాని పంపుటకు వీలులేదు. నిర్ణీత గడువుదాటిన తరువాత దరఖాస్తులను వ్యక్తిగతంగా ఎట్టి పరిస్థితులలోను అనుమతించబడవు. ఈ ఆన్‌లైన్ సేవ నిర్ణీత గడువు ముగిసిన వెంటనే ఆపివేయబడును. తదుపరి ఎట్టి పరిస్థితులలోను, ఈ ఆన్‌లైన్ సౌకర్యము పొడిగింపబడదు మరియు కట్టిన రుసుము వాపసు ఇవ్వబడదు. విద్యార్థులు ఈ విషయమును గమనించవలయును. విద్యార్థులు తమ తమ జవాబు పత్రములను **https://bie.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చును. దీనికి వారు అప్లికేషను సమర్పించినపుడు ఇచ్చిన నిర్ణీత ట్రాన్సాక్షను ఐడి(ID) ఉపయోగించవలెను.

24. జవాబు పత్రము రీ–వెరిఫికేషన్, జవాబు పత్రములు మదింపు పద్ధతి (స్కీమ్ ఆఫ్ వాల్యుయేషన్) ప్రకారము(అ) ఎగ్జామినర్ చే దిద్దబడని జవాబు మరియు (ఆ) 'సున్న' మాత్రమే కేటాయించబడిన జవాబులపై మాత్రమే జరుపబడుతుంది.

25. (అ) మార్కులను తిరిగి కూడుటకు (ఆ) జవాబు పత్రము యొక్క ఫోటో కాపీ మరియు రీ–వెరిఫికేషన్ కొరకు (ఇ) మరియే ఇతర ఫీజులు ఒకసారి చెల్లించిన ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి చెల్లించబడదు.

26. అభ్యర్థుల మార్కుల జాబితాలు, పాస్ సర్టిఫికెట్లు ఆయా కళాశాలల ప్రధానాచార్యులకు పంపబడతాయి. అభ్యర్థులు తాము ఏ కళాశాల నుండి హాల్‌టిక్కెట్లను పొందారో అదే కళాశాల నుండి తమ మార్కుల మెమో, పాస్ సర్టిఫికెట్లను పొందాలి.

27. పరీక్షా ఫలితాలను ప్రచురించిన తేది నుండి ఒక నెల లోపుగా మాత్రమే ఫలితాల ప్రచురణలోని వ్యత్యాసాలపై అభ్యర్థులు పంపిన వినతి పత్రాలను అనుమతించటం జరుగుతుంది. ఆ తరువాత అనుమతించబడవు.

28. పరీక్షా ఫలితాలను ప్రచురించిన తేది నుండి ఒక నెల రోజుల లోపుగా మాత్రమే మార్కుల మెమోలు/పాస్ సర్టిఫికెట్లలోని వ్యత్యాసాలను (ఏవైనా వుంటే) కళాశాల ప్రిన్సిపాల్ గారి ద్వారా ఇంటర్మీడియట్ విద్యామండదలి దృష్టికి తీసుకొని రావలసి వుంటుంది. ఇలా చెయ్యటంలో విఫలమైన పక్షంలో పోస్టు చేయని మార్కులకు లేదా ప్రకటించని ఫలితాలకు విద్యా మండలికి ఎటువంటి బాధ్యత లేదు. నిర్ణీత గడువుదాటిన పిదప వినతి పత్రాలను స్వీకరించడం జరగదు.

29. వార్షిక పరీక్షలలో మొదటి సంవత్సరమునకు చెందిన పరీక్షా పత్రములన్నింటిలోనూ అభ్యర్థులు ఉత్తీర్ణులైతేనే ఈ మొదటి సంవత్సరమునకు సంబంధించిన విడివిడి పత్రములలో తమ ప్రతిభను వెనువెంటనే వచ్చే సప్లిమెంటరీ పరీక్షలలో మాత్రమే మెరుగుపరచుకొనవచ్చును. ఒకవేళ ఇంతకు ముందు మొదటి వార్షిక పరీక్షలలో మొదటిసంవత్సర పేపర్లలో ఉత్తీర్ణులై మరల వీరు తదనంతరం జరిగే (అనగా వెనువెంటనే సప్లిమెంటరీ పరీక్షలో కాకుండా) ఏ పరీక్షకైనను ఆ పేపర్లకు హాజరైనట్లైతే పూర్వపు పరీక్షలో సంపాదించుకున్న మార్కులు రద్దయిపోయి కేవలము సరిక్రొత్త మార్కులు మాత్రమే చెల్లుబాటు కలిగి ఉంటాయి. పూర్తి వివరాలను అభ్యర్థులు ఆయా కళాశాల ప్రధానాచార్యులు నుండి పొందవలెను.

30. అభ్యర్థి తన హాల్‌టిక్కెట్‌ను ఇంటర్మీడియట్ బోర్డు నుండి పాస్ సర్టిఫికెట్ మరియు మార్కుల జాబితా పొందు వరకు భద్రపరచుకొనవలెను.

Digitally signed by
KRITIKA SHUKLA
Date: 10-04-2025
16:03:21

డా॥ కృతికా శుక్లా, ఐ.ఎ.యస్
కార్యదర్శి